VISION BHARATH REPORTER
విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
ఆళ్లగడ్డ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 18-01-2024 సంపుటి : 06 సంచిక : 130 పేజీలు : 8 వెల : రూ 3-00

ఎన్నికల సన్నద్ధతలో వైసిపి అధినేత జగన్

విపక్షాలకన్నా ముందుగానే శంఖారావం
ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అనుచరగణం

విజయవాడ,జనవరి17((విభారె) : మరోమారు గెలుపే లక్ష్యంగా వైసిపి అధినేత, సిఎం జగన్ అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ.. అందుకు అనుగుణంగా అభ్యర్థులను మారుస్తూ ముందుకు సాగుతున్నారు. తెరపైకి కొత్తవారిని తీసుకుని వస్తున్నారు. షర్మిల రాకతో పాటు, జనసేన, టిడిపి కూటమితో పాటు బిజెపిలు కూడా ప్రత్యర్థులుగానే ఉండనున్నా రు. వీరిని ఎదుర్కొంటూ ముందుకు సాగాల్సి ఉంది. ఈ క్రమంలో నోటిఫికేషన్ రాక ముందు నుంచే ప్రజల్లో వైసిపి వాదం బలంగా వ్యాప్తి చేయాలని జగన్ వక్కా ప్లాన్ చేస్తున్నారు. అందులో బాగంగా 25న భీమిలి నుంచి ఎన్నికల శంఖారావం పూరించ నున్నారు. ఇప్పటికే అభ్యర్థుల జాబితాను దాదాపు ఖరారు చేస్తూ ఇన్‌ఛార్జులను నియమిస్తున్నారు. ఆఖరి నిమిషంలో ఒకట్రెండు తప్ప పెద్దగా మార్పులు ఉండబోవని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల నాటికి ఎలాంటి అసంతృప్తి లేకుండా సాఫీగా ఎన్నికలకు వెళ్లేందుకు ముందే అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. ఉన్నవారు ఉంటారు..పోయేవారు పోతారు..ఉన్నవారితోనే పోరాడాలనే పట్టుదలతో ఉన్నారు. దీనికితోడు తను నియమించిన వలంటీర్ల వ్యవస్థ బాగా పనిచేయగలదన్న ధీమాలో ఉన్నారు. అలాగే అన్ని కుటుంబాల కు అంతో ఇంతో ఆర్థికసాయం అందినందున వారే తన ఓటు బ్యాంకుగా భావిస్తున్నారు. ప్రతి ఇంటికి సంక్షేమం అందించామని దాన్నే జోరుగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. ఇంటింటికీ నేతలు వెళ్లి గతానికి ఇప్పటికి తేడాను వివరించాలని చెబుతున్నారు. వైనాట్ 175 నినాదాన్ని బలంగా వినించాలని చూస్తున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్‌సీపీలో 59 మంది ఇన్‌ఛార్జులను నియమిస్తూ మూడు జాబితాలను విడుదల చేశారు. ఇప్పుడు నాల్గో జాబితాపై కసరత్తు చేస్తోంది. జగన్ జిల్లా పర్యటనకు వెళ్లే నాటికి దాదాపు అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జుల నియామకాలు పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చే నాటికి వారంతా ప్రజల్లో ఉండాలని వైసీపీ నినాదవే జనంలో ఉండేలా చూస్తున్నారు.పొత్తులతో ప్రతిపక్షాలు ఇంకా చర్చల దశలో ఉన్నారు. ఇంకా అభ్యర్థుల ఎంపికపై ఎలాంటి కసరత్తు చేయలేదు. పొత్తుల్లో భాగంగా సీట్లు ఖరారు చేసుకొని అభ్యర్థులను ప్రకటించే నాటికి అసంతృప్త రాగాలు తీవ్ర స్థాయిలో ఉంటాయని వైసీపీ భావిస్తోంది. ఆ వివాదాలను చల్లార్చే పనిలో ప్రతిపక్షాలు బిజీ అవుతాయని అది తమకు బాగా కలిసి వస్తుందని అంటున్నారు. దాన్ని ప్రజలకు చూపించి న్యూట్రల్ ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకోవచ్చని భావిస్తోంది. ఓవైపు షర్మిల కూడా దూసుకొస్తున్నారు. మరోవైపు టీడీపీ, జనసేన కూటమి ఇలా అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెరగ ముందే అభ్యర్థులు ఖరారు చేయడం తోపాటు, ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ ప్లాన్. పార్టీ నేతలంతా గ్రామాల్లో ఇంటింటికీ తిరిగే టైంలోనే అధ్యక్షుడు జగన్ కూడా జిల్లాలు చుట్టేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈక్రమంలో నోటిఫికేషన్‌కు ముందే ఎన్నికల సన్నద్ధతతో ముందుకు సాగనున్నారు. ఇందుకోసం జనవరి 25న భీమిలిలో ఎన్నికల శంఖా రావం పూరించనున్నారు. అధికారిక కార్యక్రమాలు తగ్గించుకొని పూర్తిగా పార్టీపైనే ఫోకస్ పెట్టబోతున్నారు. ఓవైపు బహిరంగ సభల్లో పాల్గొం టూనే పార్టీకి అనుబంధంగా ఉండే సంఘాల నేతలతో ముచ్చటిం చను న్నారు. సర్పంచ్‌లు, ఇతర స్థానిక ప్రజాప్రతి నిధుల తో సమావేశం కానున్నారు. నోటిఫికేషన్ వెలువడే నాటికి రోజుకు రెండు సభల్లో పాల్గొనేలా వ్యూహాన్ని జగన్ రచిస్తున్నట్లు సమాచారం. ప్రతిపక్షాలు తీసుకొచ్చే మేనిఫెస్టుకు దీటుగా తాము అమలు పరిచిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తున్నారు. అదే టైంలో మరో ఆకర్షణీయమైన ఎన్నికల హామీ పత్రం కూడా సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నాటికి వంద సభల్లో పాల్గొని విధానాలు, అమలు చేయబో యే పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రత్యర్థులపై పైచెయి సాధించేలా వ్యూహాన్ని రచిస్తున్నారు. నూటికినూరుశాతం ఎన్నికల హామీ ని అమలు చేశమా న్న ప్రచా రం హైలెట్ చేయాలన్నది వ్యూహంగా ఉంది.

అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా జగన్ పాలన

పేదరికం విద్యకు అడ్డు కాకూడదని
విప్లవాత్మక నిర్ణయాలు
రాష్ట్రస్థాయి సమావేశంలో మంతరి
ఆదిమూలపు సురేశ్

విజయవాడ,జనవరి17 (విభారె) అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన ఉందని మంత్రి ఆదిమూలపు సురేశ్ అన్నారు. పేదరికం విద్యకు అడ్డు కాకూడదని జగన్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి సురేష్ అన్నారు. అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా సీఎం జగన్ పాలన సాగుతోందన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, నాగార్జున, ఎమ్మెల్యే మల్లాది విష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బడుగు, బలహీన,అణగారిన,దళిత వర్గాలకు సీఎం పెద్ద పీట వేశారని అన్నారు. చిట్టచివరి వారికి సైతం సంక్షేమం అందాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. అవినీతి లేని పాలన.. పారదర్శకత.. జవాబుదారీ తనం మా ప్రభుత్వం ఎంచుకున్న ప్రధాన లక్ష్యాలు. నేను ఉన్నాను...నేను విన్నానని పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగన్ అండగా నిలిచారని మంత్రి అన్నారు. ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్.. అని ఆయన భావజాలాన్ని భుజాన వేసుకుని పాలన చేస్తున్న ఒకే ఒక్కడు సీఎం జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలతో పాలన చేస్తూ చరిత్ర పుటల్లో సీఎం జగన్ తన పేరు లిఖించుకున్నారన్నారు. సీఎం జగన్ భావితరాల భవిషత్తు కోసం పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. గత పాలనలో అవమానాలు.. అవహేళనలు.. దాడులు.. చూశాం. సీఎం జగన్ వల్లే మేం రాజ్యాధికారం పొందగలిగాం. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం చెప్పారు. చెప్పినట్లుగానే రూ. 425 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఇంగ్లీష్ మీడియం పెడుతుంటే తెలుగు భాషను చంపేస్తున్నారని నానా యాగీ చేశారు. సీఎం జగన్ ధైర్యంగా పేదలకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నారు.

దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి

కొచ్చిలో రూ.4,000 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం
కోస్టల్ సిటీ సామర్థ్యం పెంచేందుకు కృషి
గురువాయూరు దర్శనం అదృష్టం అన్న మోడీ
సురేశ్ గోపి కూతురు పెళ్లికి హాజరు

కొచ్చి,జనవరి17(కేరళలోని కొచ్చిలో రూ.4,000 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు ప్రారంభించారు. ప్రధాని ప్రారంభించిన మూడు ఇన్‌ఫ్రాస్టక్చుర్ ప్రాజెక్టులలో కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ 'న్యూ డ్రై డాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ (ఐఎస్ఆర్ఎఫ్), కొచ్చిలోని పుదువ్యాపీన్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎల్పీజీ ఇంపోర్ట్ టెర్మినల్ ఉన్నాయి. ఈ సందర్భంగా కొచ్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కేరళలో ప్రారంభించిన కొత్త ఇన్‌ఫ్రాస్టక్చుర్ ప్రాజెక్టులపై మాట్లాడుతూ, కొచ్చి వంటి కోస్టల్ సిటీల సామర్థ్యాన్ని పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. దేశానికి 'షిప్ బిల్డింగ్ హబ్'గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వసతులను మరింత పటిష్టం చేయడం, పోర్టుల అనుసంధానాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారతదేశం అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగా మారుతున్న తరుణంలో మన సముద్ర శక్తిని కూడా పెంచుకుంటు న్నామని, ఇందుకు ఉదాహరణగా కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామని అన్నారు. నూతన మౌలిక వసతుల కల్పన ద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరగనుందని చెప్పారు. నౌకా నిర్మాణం, మరమ్మతులు, ఎల్పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్ద డ్రై డాక్‌గా కొచ్చి నిలుస్తుందన్నారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజుల క్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించినప్పుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్న విషయాన్ని ప్రస్తావించాను. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి ముందు కేరళ వచ్చి త్రిప్రయర్ శ్రీ రామస్వామి ఆలయంలో ప్రార్థనలు చేసే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా నని అన్నారు. ప్రధాని తన రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం త్రిసూరులోని గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు, బీజేపీ నేత సురేష్ గోపి కుమార్తె వివాహ కార్యక్రమంలోనూ మోదీ పాల్గొన్నారు. కాగా, ప్రధాని మోదీ కేరళలో పర్యటించడం గత రెండు వారాల్లో ఇది రెండవది. ఈ సందర్భంగా మలయాళ నటుడు సురేష్ గోపీ పెద్ద కూతురు భాగ్య సురేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ల వివాహం బుధవారం ఉదయం 8.45 గంటలకు త్రిసూర్‌లోని గురువాయూర్ ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. కేరళ పర్యాటనలో ఉన్న ఆయన త్రిసూర్‌కి వచ్చారు. సురేష్ గోపీ కుమార్తెను, అల్లుడిని ఆశీర్వదించి, వరమాలలు అందించారు. మోదీరాకతో ఆలయం చుట్టూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన వీడియో దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మోదీ మాట్లాడారు.

సుప్రీం తీర్పుకు వైసిపి వక్రభాష్యాలు

టిడిపి ఎంపి కనకమేడల విమర్శలు

అమరావతి,జనవరి17 స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పునకు వైసీపీ వక్రభాష్యం పలుకుతోందని టీడీపీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్ అన్నారు. ద్విసభ్య ధర్మాసనం తీర్పులో భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. వీటిని యథాతథంగా చెప్పినా వైసిపి కావాలనే తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతోందని అన్నారు. బుధవారం ఆయన ఎన్టీఆర్ భవన్‌లో మాట్లాడుతూ.. 'కోర్ట్ తీర్పులను కూడా రాజకీయాలకు వాడుకునే స్థాయికి వైసీపీ, సాక్షి పత్రిక దిగజారింది. జస్టిస్ అనిరుద్ బోస్ ధర్మాసనం 82 పేజీల తీర్పు ఇచ్చింది. సెక్షన్ 17ఏ వర్తింపునకు సంబంధించి ఇద్దరు జడ్జిలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తపరిచారు. దీనితో ఈ అంశాన్ని చీఫ్ జస్టిస్ ముందు ఉంచుతామని చెప్పారు. లార్జర్ బెంచ్‌కి ఈ అంశాన్ని రిఫర్ చేయాలని కోరతామని పేర్కొన్నారు. 2021 డిసెంబర్ 9న ఈ అంశంపై కేసు పెట్టారు. 2018 జులై 26న 17ఏ అమల్లోకి వచ్చింది. ఈ కేసులో 2018లో దర్యాప్తు చేసినట్టు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు పేర్కొంది. జస్టిస్ అనిరుద్ బోస్ 17ఏ వర్తించదు ఉండి పొన్నావోలు సుధాకర్ రాజకీయ వ్యాఖ్యలు చేయడం తగదు. సాక్షి కోర్ట్ ధిక్కరానికి పాల్పడింది. పొన్నావోలు చేసిన వ్యాఖ్యలను కోర్టు చెప్పినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా. సీఎం జగన్ కోర్టుల్లో స్టే తెచ్చుకుని పబ్బం గడుపుతున్నారు.

ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అంబేద్కర్ విగ్రహం

మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

విజయవాడ,జనవరి17 ప్రపంచం గర్వించదగిన రీతిలో అంబేద్కర్ విగ్రహం మన రాష్ట్రంలో ఏర్పాటైందని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈనెల 19వ తేదీన విగ్రహం ఆవిష్కరణ వైభవంగా నిర్వహిస్తామన్నారు. తుమ్మలపల్లి క్షేత్రయ్యవారి కళాక్షేత్రంలో డా.బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మయన్మార్ నుంచి వచ్చిన బౌద్ధ భిక్షువులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం పెడతామని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు. గత పాలనలో అవమానాలు.. అవహేళనలు.. దాడులు.. చూశాం. సీఎం జగన్ వల్లే మేం రాజ్యాధికారం పొందగలిగాం. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహం పెడతానని సీఎం చెప్పారు. చెప్పినట్లుగానే రూ. 425 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్యే మల్లాది విష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ప్రయోజనాలను విస్మరించిన జగన్

అభివృద్ధిని పట్టని సిఎం: కాల్వ

అనంతపురం,జనవరి17 : రాష్ట్ర విభజన తరవాత ఆంధ్రుల సంక్షేమాన్ని, రాష్టాభివృద్ధిని టిడిపి కాంక్షిస్తుంటే అందుకు భిన్నంగా జగన్ రాష్ట్ర వినాశనాన్ని కోరుకుంటున్నారని టిడిపి నేత మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. అవినీతికి కేరాఫ్‌గా ఉన్న జగన్ ప్రత్యేకహోదాతో పాటు ఇతర అంశాలను మాట్లాడడం లేదన్నారు. ఎపి సంక్షేమంపై మాట్లాడకపోవడం మరింత విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. విపక్షంలో ఉండగా రాష్ట్రంలో జరిగే అభివృద్ధిని నిరంతరం అడ్డుకుంటూ వచ్చిన జగన్ ఇప్పుడు అధికారం చేపట్టాక పూర్తి సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అవాస్తవాలను ప్రచారం చేస్తున్న వైకాపా నేతలకు ప్రతిపక్షనేత చందంబాబును విమర్శించే అర్హత లేదన్నారు. చంద్రబాబు హయాంలో టిడిపి ప్రభుత్వం ప్రతిసంక్షేమ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టి నిర్వహిచిందని అన్నారు. వైకాపా ప్రవర్తిస్తున్న అరాచక ప్రవర్తనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చీకటి జీవోలతో అరాచక పాలన సాగిస్తున్నాడని కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు.



సంపాదకీయం

గురువారం 18-01-2024

సమగ్ర పంటల విధానం ఏదీ !

సంక్రాంతి సందర్భంగా అన్నదాతలను పొగడడం..రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం మినహా సంపూర్ణంగా రైతులకు మేలు జరగడం లేదు. ఏటా వారు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్తాయిలో ఆలోచన చేయడం లేదు. కేంద్ర రాష్ట్రాలు ఉమ్మడి కార్యాచరణ అమలు చేయాల్సి ఉంది. పంట వేయడం మొదలు..కొనుగోళ్ల వరకు వారికి సాయంగా ఉండాల్సిన వ్యవసాయ శాఖ నిర్వీర్యంగా మారింది. పంటలు ఏవి వేయాలో..ఏవి వేయరకూడదో తెలియచేస్తూ ముందుకు సాగాల్సి ఉంది. బియ్యం ధరలు అనూహ్యంగా పెరుగుతున్నా..రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటల కొనుగోళ్లు అనేవి ఏటా ఓ ప్రహసనంగా మారుతున్నాయి. పంటలను సకాలంలో కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించే పక్కా ఏర్పాట్లు జరగడం లేదు. కేంద్రం ఈ–నామ్ ప్రవేశ పెట్టినా రైతుల కష్టాలు తీరడం లేదు. పంటలకు జాతీయస్థాయిలో ధరలు వస్తాయని, కొనుగోళ్లు జరుగుతాయని అంతా భావించారు. మోడీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరగడం లేదు.దీంతో ఏటా పంట ఉత్పత్తులు అమ్ముకోవడంలో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలు ఏవైనా ఈ నామ్ కింద వ్యాపారులు తీసు కోవడం లేదు. మొన్నటికి మొన్న ఖమ్మంలో మిర్చి అమ్ముకోవడానికి రైతులు నానాయాతన పడ్డారు. ఏటా ఈ ప్రహసనం జరుగుతున్నా కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాల్లా మారాయి. మార్కెట్లలో కూడా పక్కాగా నిబంధనలు అమలు జరగడం లేదు. తెలంగాణలో గోదాముల సంఖ్య పెరిగి నా అందుకు తగ్గట్లుగా మార్క్‌ఫెడ్ కొనుగోళ్లు పెరగడం లేదు. ఈ పరిస్థితి తెలుగు రాష్ట్రాలకు సంబంధించి నదే కాదు..దేశ వ్యాప్తంగా ఇదే తీరుగా ఉంది. జిల్లాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ఒక ప్రహసనంగా మారింది. అధికారులు చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయి నెలకొన్న పరిస్థితులకు పొంతన ఉంటడం లేదు. మిల్లర్లే నేరుగా కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రైతు భరోసాకేంద్రాలకు వచ్చిన రైతులను కూడా మిల్లర్ల వద్దకు పంపుతుండగా వారు తేమశాతంపై మరోసారి పరీక్ష చేస్తున్నారు. మరో వైపు ప్రభుత్వ లక్ష్యం చాలా తక్కువగా ఉండటం వల్ల జిల్లాలో పండిన ధాన్యంలో దాదాపు 75 శాతం మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న పరిస్థితులు కన్పిస్తున్నాయి. రబీ పంటలు సాగు పూర్తయిన తరువాత కుప్పలను నూర్పిడి చేసి విక్రయించుకునేలా సిద్ధం అవుతున్నారు. ప్రధానంగా మద్దతు ధరలు దకకడం లేదు. అలాగే తేమశాతం పేరుతో తరుగు దోపిడీ సాగుతోంది. దడవాయి కూడా తప్పడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి, ప్రభుత్వం ఆంక్షలు, రవాణా ఛార్జీలు,నిల్వ చేసుకునే అవకాశం లేని వారు పొలాల్లోనే విక్రయిస్తున్నారు. ప్రధానంగా వ్యాపారులు బిపిటి ధాన్యం కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బియ్యం ధరలు కూడా భారీగా పెరగడంతో తెలంగాణ వ్యాపారులు జిల్లాకుపెద్ద సంఖ్యలో వస్తున్నారని తెలిసింది. జిల్లాకు చెందిన మిల్లర్లు తేమశాతం నిబంధనతో ఆంక్షలుపెట్టడం వల్ల రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు నానా తంటాలు పడాల్సి వస్తోంది. దీంతో రైతులు మిల్లర్లు, వ్యాపారులకు పొలాల్లోనే విక్రయించుకుంటున్నారు. డెల్టా ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు పొలాల్లో కుప్పలు వేసి రెండో పంట వేశారు. మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకోవాలన్న లక్ష్యంతో వరిని కోసి కుప్పలు వేసి రబీ సాగు వైపు మొగ్గుచూపారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ఆధిపత్యం తగ్గించాలని, ఆర్‌బికే సిబ్బంది బాధ్యత తీసుకుని ఖచ్చితంగా కొనుగోలు చేస్తారని నిర్ధారణ అయిన తరువాతనే మిల్లర్ వద్దకు పంపాలని కోరారు. మాండూస్ తుపాను వల్ల నష్టపోయిన పైర్లకు సంబంధించి రైతులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఇకపోతే తెలంగాణలో పలు జిల్లాల్లో కంది రైతులకు వారు పండించిన కందులను మార్కెట్‌లో అమ్మడం ఇప్పుడు ఒక పరీక్షలా మారింది.మరోవైపు మద్దతు ధరలు పలకడం లేదు. మద్దతు ధర అందక ప్రైవేట్ వ్యాపారులకు కందులను తెగనమ్మకుంటు న్నారు. మిర్చి, పత్తిరైతుల పరిస్తితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. మార్కెటింగ్ శాఖ అధికారులు పదేపదే చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పులు కానరావడం లేదు. మార్కెట్లో అమ్మకానికి సిద్దంగా ఉన్న నిల్వలు అమ్ముకోలేక అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. మిర్చి,పత్తి రైతులు కూడా ఇదే రకమైన ఆందోళనలో ఉన్నారు. ఓ వైపు ధరలు లేక మరోవైపు కొనుగోళ్లు సాగక ఆందోళనగా చూస్తున్నారు. సంక్రాంతి వేళ ఆనందంగా ఉండాల్సిన అన్నదాతలు కొనుగోళ్లు లేక మరికొన్నిచోట్ల తీవ్ర ఆందోళనతో ఉన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం తలకుమించిన భారం అవుతోంది. దీనికితోడు గన్నీబ్యాగుల కొరత వారిని వేధిస్తోంది. ఇకపోతే నిల్వ చేయడానికి సరిపడా గోదాంలు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రైతులకు వ్యవసాయ మార్కెట్‌లో తిప్పలు తప్పడంలేదు.

పురపాలక లో బహిరంగ వేలములు

రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



పురపాలక సంఘము, నంద్యాల

ఆర్.ఓ.సి.నెం. 315/2015/ఎ1 తేది: 12.01.2024

వేలము ప్రకటన

వ.సం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు రూము నెం.
1	N.T.R. కాంప్లెక్స్	1,8,14,21,26,29,32,36,47,48,49
2	పాత మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్	1N, 6N-7N, 8N-9N
3	మునిసిపల్ హైస్కూలు దగ్గర	8,11-12 (Upstair)
4	ఆర్.ఎస్.రోడ్	3
5	న్యూ నాగులకుంట రోడ్ నెం.2	2
6	సత్రంబడి	1
7	డైలి వెజిటబుల్ మార్కెట్	5, 13
8	ఆర్.టి.సి.బస్టాండ్	2, 6-7 (UP), 8-9-10 (UP)
9	గర్ల్స్ హైస్కూల్ ప్రక్కన	3,4,8,9,11
10	న్యూ నాగులకుంట, ప్రతాప్ టాకీస్	11

కమీషనరు, నంద్యాల పురపాలక సంఘము

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17– నంద్యాల పురపాలక సంఘమునకు సంబందించి ఈ దిగువ తెలిపిన షాపింగ్ కాంప్లెక్స్ లోని ఖాళీగా వున్న షాపు రూములను 19-01-2024 అండ్ 20-01-2024 ఉదయం 11 గంలకు పురపాలక సంఘ కార్యాలయం నందు వేలములు జరుపబడునని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి బుధవారం ఓ ప్రకటన లో తెలిపారు. మరియు కమిషనరు గారు లేదా వారి అనుమతి పొందిన అధికారిచే బహిరంగ వేలము పాట నిర్వహించబడునని కమిషనర్ అన్నారు. బహిరంగ వేలం లో పాల్గొనుటకు సాల్వెన్సీ సర్టిఫికెట్ రూ.2,00,000/ – సదరు ధృవపత్రం నందు ఆస్తి సంబందిత ఆస్తిదారుడు, ఆస్తి దగ్గర దిగిన ఫోటో, డిపాజిట్ 2.15, 000/–, . డిపాజిట్ రూ.10,000/ –, . గుడ్విల్ రూ.1,00,000/–, స్టాంపు డ్యూటి రూ.5,000/–, ఆధార్ కార్డు , కరెంటు బిల్లు మరియు గ్యాస్ బిల్లు రశీదు నకల్లు ఇతర వివరముల కొరకు మునిసిపల్ కార్యాలయములోని రెవెన్యు విభాగము నందలి ఎ1 గుమాస్తను పని వేలలలో సంప్రదించగలరని మరియు పాటలో పాల్గోనదల చినవారు పాటకు 3 రోజుల ముందుగా సాల్వెన్సీని కార్యాలయము లోని ఎ1 గుమాస్తకు అందచేయ వలసినదిగా సూచించారు.

వేతనాలు పెంచకపోతే సమ్మె విరమించే ప్రసక్తే లేదు...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– జనవరి 17 డోన్ పట్టణంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను అందజేసిన అంగన్వాడీలువేతనాలు పెంచితే తప్ప సమ్మె విరమించబోమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబారాణి, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి సిఐటియు జిల్లా కార్యదర్శిటి.శివరాం,మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు యుటిఎఫ్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.ఎస్.బాబు అన్నారు.సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె 37వ రోజు స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గల దీక్షా శిబిరంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర సంపదను అదానికి దోచిపెడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కష్టజీవుల వేతనాలు ఎందుకు పెంచరని ప్రశ్నించారు.యుటిఎఫ్ జన విజ్ఞాన వేదిక నాయకులు సంఘీభావం ప్రకటించారు.యుటిఎఫ్ నాయకులు గోపాల్,బొజ్జన్న, సంజీవరెడ్డి,జెవివి నాయకులు అబ్దుల్ లతీఫ్,రామమూర్తి, సర్వజ్ఞ మూర్తి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు.వేతనాల పెంపు కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై కార్మిక వ్యతిరేక వైఖరి చేపట్టి సమ్మెపై ఎస్మా ప్రయోగించి బెదిరింపులకు దిగడం భావ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సమ్మె విరమించకపోతే కొత్తవారిని నియమించుకుంటామంటున్న ప్రభుత్వ బెదిరింపులకు భయపడబోమని రాబోవు ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని స్పష్టం చేశారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం దీక్షా శిబిరం నుండి ర్యాలీగా వెళ్లి ఐసిడిఎస్ కార్యాలయం నందు సూపర్వైజర్లు పరమేశ్వరి,దేవకృపమ్మ, శకుంతల కి షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో డోన్,బేతంచెర్ల, రంగాపురం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు సులోచన, రహమద్బి,సుమలత, నాగలక్ష్మి,గుల్జార్,వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, రామేశ్వరి,లక్ష్మిదేవి, జ్యోతి,మేరీ,అంజలి,రాజి, అనూష,వెంకటలక్ష్మి,రాధ,శోభ, సుహాసిని,సుభద్ర,నాగలక్ష్మి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

మనిషి తమ జీవన సారం తెలుసుకోవాలి.

పుట్టపర్తి జనవరి 17)శరీరం ప్రభుత్వం కోల్పోయిన తర్వాత బుద్ధి బలం ఏవి ఉండవు.లోకంలో ప్రతివ్యక్తీ కూడా ఏదోఒకటి సాధించాలని జన్మిస్తాడు. తనజీవిత లక్ష్యం తెలుసుకోవాలని. మనం ఈ జన్మలో తెలుసుకోవాల్సింది అహంకారం, అధర్మం, మనిషికి పెద్దశత్రువులు కనుక ఏ వ్యక్తి అయితే తన జీవితంలో జ్ఞానం, ప్రేమ,శక్తి, భక్తి, సంపద,వైభవం,త్యాగం ,వైరాగ్యం, దేనివల్ల కూడా గర్వం ఉండకూడదు. అహంకారమే మనిషికి అతిపెద్ద శత్రువని తెలుసుకోవాలి. ఎవరైతే తన అహంకారంపై విజయం సాధిం చగలరో వారు ఈ లోకంలో నేనే గొప్ప అన్న కోరికకలుగదు. అలాగే ఆ వ్యక్తి కోల్పోయేది కూడా ఏదీఉండదు. నిజానికి ఇవన్నీ ప్రతి మనిషికి తెలిసిన విషయాలే ఇదే విచిత్రం. ప్రతివ్యక్తి జీవితంలోఅన్ని, అందరికీతెలుసు.ప్రతివ్యక్తిశక్తి,జ్ఞానం, బలం ,ఆడంబరాలు అహంకారంతో ప్రవర్తిస్తారు. చివరకు అహంకారం ఆ జీవితాన్ని వ్యర్థంచేస్తుంది. అప్పుడు ఆ జన్మ ఏమాత్రం సార్ధకత కాకుండా అయోమయంలో పడిపోతుం ది. ఏమి చేయాలన్నా సమయం ఉండదు. అప్పుడు పూర్తి అర్ధమైనా ఏమాత్రం కాలం మన చేతులలో ఉండదు. అందుకే అభ్యాస,వైరాగ్యాలు సరైన వ్యక్తి దగ్గర తెలుసుకొని జీవించాలి. అప్పుడే ఈ లౌకిక ప్రస్థానం సార్ధకం అవుతుంది. కనుక జన్మ సఫలంకావాలంటే మనిషి తమజీవనసారం తెలుసుకోవాలి. అంటున్నారు ప్రముఖ పర్యావరణవేత్త కర్మయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు.

శ్రీమతి వై ఎస్ షర్మిలకు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన పోతుల శేఖర్..

విభారె న్యూస్ జనవరి 17 కర్నూలు (జిల్లా ప్రతినిధి)..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన శ్రీమతి వైఎస్ షర్మిల కు కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే ఎన్నికలలో శ్రీమతి వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడవలెనని ఆయన ఆకాంక్షించారు..

రోడ్ల భద్రత మాసోత్సవాలు కార్యక్రమాలు ప్రారంభం..

విభారె న్యూస్ జనవరి 17 ఎమ్మిగనూరు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా స్థానిక డిపోలోని గ్యారేజీ నందు కార్యక్రమము ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా రమేష్ బాబు (ట్రాఫిక్ ఎస్ఐ) ఈ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు సుమారు 60 మంది సిబ్బంది హాజరయ్యారు. హాజరైన సిబ్బందికి డిపో మేనేజర్ అమర్నాథ్ సిబ్బందిని ఉద్దేశించి ప్రమాదములను నివారించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు, సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి విధులకు హాజరైతే జరుగు పరిణామాల గురించి పూర్తిగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమమునందు యూనియన్ నాయకులు రఫిక్ అహ్మద్, మహేశ్వరరెడ్డి డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్ల గురించి తెలియజేశారు. ఈ సభకు కే పంపాపతి, కార్యాలయ సూపరింటెండెంట్, గంగన్న, ఎల్ హెచ్, ఆఫీసు సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జాగృతి ప్రత్యేక సంచిక విడుదల...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :– జనవరి 17 జనవరి 22 న అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రారంభాన్ని పురస్కరించుకొని జాగృతి వార పత్రిక వారు అయోధ్య విషయంలో 500 సంవత్సరాల నుండి జరిగిన పోరాటాలను విశేషాలను, శ్రీరామచంద్రుడు భారతీయులకు ఆరాధ్య దైవం ఎందుకు అంతగా ఆరాధిస్తున్నారు అన్న విషయాలను తెలియజేస్తూ జాగృతి ప్రత్యేక సంచికను విడుదల చేయడమైనది. అయోధ్యకర సేవలో పాల్గొన్న సీనియర్ కార్యకర్త బోగ్గరపు నటరాజు చేతుల మీదుగా డోన్ సరస్వతి విద్యానికేతన్ పాఠశాల భవనం నందు విడుదల చేయడమైనది.

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి వెండి సామాన్లు బహూకరణ..

విభారె న్యూస్ జనవరి 17 ఎమ్మిగనూరు.పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కాలనీ (పై మాలాగేరి)లో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం లో చెన్నకేశవ స్వామి మూలవిరాట్ కు 500 గ్రాముల వెండి తో శంకు చక్రముల తొడుగు చేయించారు. వాటి విలువ రూ.44000/–. వెండి సామాన్లు చేయించిన దాతలు డి.శశికళ,డి. తిరుమలేష్ దంపతులు వెండి సామాన్లు చేయించి వారి భక్తిని చాటుకున్నారు. వారికి,వారి కుటుంబ సభ్యులకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కరుణ కటాక్ష, ఆయువు ,ఆరోగ్య, ధన, ధాన్య, సిద్ధి ,బుద్ధి, చేకూరాలని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా వారి కుటుంబం పై ఉండాలని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం కమిటీ సభ్యులు కోరారు.

ఏపీలో ఒక జిల్లాకు కృష్ణదేవరాయలు పేరు పెట్టాలి....



విభారె న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 17 ఆంధ్రప్రదేశ్లో ఒక జిల్లాకు ఆయన పేరు పెట్టాలి భారతదేశంలోని చరిత్ర కలిగిన ఒక గొప్ప మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు ప్రపంచ దేశాలు కూడా ఆయన పేరు చెబితేహర్షించదగ్గ వ్యక్తి ఆయన పేరుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక జిల్లాకు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరం రాయలసీమ అంటున్నారు రాయలు ఏలిన రాజ్యము అంటున్నారు దేవాలయాలు కవులు పండితులు పామరులను పోషించి హిందూ సాంస్కృతిని హిందూ సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన చరిత్రకారుడు శ్రీకృష్ణదేవరాయలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి భక్తి గీతాలను అల్లరింపజేసిన అన్నమయ్య గారికి కూడా ఒక జిల్లాను ఏర్పాటు చేయడము మంచితరుణము పార్టీలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు ని గుర్తించి ఎన్టీఆర్ జిల్లాగా పేరు పెట్టడం వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రకారుడు అయ్యారు అదేవిధంగా బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సొంత ఖర్చులతో విగ్రహావిష్కరణ కార్యక్రమంలో రైల్వే జాతీయ నాయకుడి కుమారుడు మర్రి రాఘవయ్య కుమారుడు మరియు గోవింద్ గోవిందరాజులు వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టి నంద్యాల కర్నూలు జిల్లాలకు ఆదర్శంగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రతి ఐదేళ్లకొకసారి ఆయన ఎమ్మెల్యేకు సపోర్ట్ చేస్తే ఆ ఎమ్మెల్యే కచ్చితంగా గెలిచి మంత్రులు అవుతున్నారు ఆయన కింగ్ మేకర్ గా డోన్ తాలూకాలో తన ఉనికిని చాటుకొనుచున్నారు జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో పదవులు ఆయనకు ఇస్తామన్నా తీసుకోకుండా నిరాడంబరుడుగా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు సర్కారు ప్రాంతంలో ఈడిగ శ్రీయాతన గౌడ శెట్టిబలిజ కులాలన్నిటిని వైయస్ జగన్మోహన్ రెడ్డి బీసీలుగా గుర్తించి రాయలసీమ ప్రాంతంలో శెట్టిబలిజ కులాన్ని ఓసీలుగా గుర్తించారు ఇది ఎంతో బాధాకరం రాయలసీమలో బీసీలకు కూడా శెట్టి బలిజ కులాలు యాచక జీవితాలు జీవిస్తూ జీవనం కొనసాగించుచున్నారు వారిని కూడా రాయలసీమలో బీసీలుగా గుర్తించాలని అదేవిధంగా పవన్ కళ్యాణ్ మ్యానిఫెస్టోలోశెట్టిబలిజ కులాన్ని రాయలసీమలో బీసీలుగా గుర్తించాలని 2024 అసెంబ్లీ ఎన్నికలలో ప్రకటించాలని అదేవిధంగా రాయలసీమలో 100 అడుగుల కాశ్య విగ్రహాన్ని 2024లో శ్రీకృష్ణదేవరాయ జయంతి లోపుగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అలా ఏర్పాటు చేస్తామని ప్రకటన కూడా ఇవ్వాలని తెలియజేశారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము శ్రీకృష్ణదేవరాయ జయంతిని అధికారకంగా నిర్వహించాలని ఆయన సెలవు దినాన్ని సెలవు దినముగా ప్రకటించాలని భావితరాలకు ఆ రాజు యొక్క జీవిత చరిత్రలో పాఠ్యపుస్తకాలలో ముద్రించాలని తెలియజేస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏఈ నాగరాజు తెలియజేశారు

19 న కడప జిల్లా కమలాపురం లో రా...కదలిరా.. బహిరంగ సభ

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏ వి ఆర్ ప్రసాద్

---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17 ఒక్క ఛాన్స్ అంటూ అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక దౌర్జన్యకర పాలన సాగిస్తున్నదని, వైసీపీ ప్రభుత్వానికి అంతిమ ఘడియలు దగ్గర పడ్డాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ అన్నారు× కడప జిల్లా కమలాపురంలో ఈనెల 19వ తేదీన తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న రా కదిలిరా కార్యక్రమానికి భారీ ఏర్పాట్లను చేస్తున్నారు. బుధవార0 కమలాపురంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, కమలాపురం అసెంబ్లీ ఇన్చార్జి పుత్తా నరసింహారెడ్డి అధ్యక్షతన చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభ విజయవంతం కోసం ఏర్పాట్లపై కార్యాచరణ సమావేశం నిర్వహించడం జరిగింది. కడప పార్లమెంటు టీడీపీ నేత, పోలీట్ బ్యూరో సభ్యుడు, రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి,టిడిపి జాతీయ మీడియా కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ దీపక్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గంటా గౌతం తదితర ముఖ్య నాయకులతో ఇంకా పలువురు జిల్లా ప్రముఖ టిడిపి నాయకులు తో కలిసి రాష్ట్ర కార్యదర్శిగా, చంద్రబాబు గారి బహిరంగ సభ విజయవంతం కోసం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని, సభాస్థలి లో ఏర్పాట్లు పరిశీలన,హెలిప్యాడ్ పరిశీలించడం జరిగింది. కమలాపురంలో జరిగే రా కదలిరా బహిరంగ సభకు లక్ష మందితో భారీ జన సమీకరణ కు తగ్గట్లుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని ధ్వజమెత్తారు. రాష్టానికి రాజధాని లేకుండా చేశారని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు పేరుతో ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా చేసిన సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవసరమా అని ప్రశ్నించారు. చంద్రబాబు పాలన వస్తేనే ఆంధ్రప్రదేశ్ స్థితిగతులు మారుతాయని అన్నారు. స్వర్ణ యుగం పాలన రావాలంటే వైసీపీ రాతియుగ పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారందరిపై అక్రమ కేసులు,దౌర్జన్యాలు, దాడులు చేస్తూ వైసిపి నాయకులు రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. రా కదిరిగా బహిరంగ సభకు భారీగా తరలిరావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, జిల్లాలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహానేత డా. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, స్మృతి వనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేద్దాం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి –మహానేత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాణత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అవిష్కరణ, సృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని, వేలాదిగా ఈ మహోన్నత కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి కార్యక్రమ వివరాలను వారు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... ఈనెల19వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో 20ఎకరాల సువిశాల ప్రాంగణంలో 404 కోట్ల వ్యయంతో 125 అడుగుల ఎత్తైన డా. బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని, అలాగే సృతి పనాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో వేలాదిగా విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. డా. అంబేద్కర్ ను సూర్తిగా ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే చెందిన వారుమాత్రమే కాదని, ఆయన అందరివాడని అన్నారు. మహానేత విగ్రహాన్ని ఈనెల 19వ తేదీ విగ్రహ ఆవిష్కరణ, సృతివనం, అందులో వివిధ బ్లాక్లు ప్రారంభించనున్నారని, ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి నంద్యాల నియోజకవర్గ ప్రజలు వెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారురవికుమార్, సంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నాశేషయ్య, జాకీర్ హుస్సేన్ , మాజీ కౌన్సిలర్ అనీల అమృతరాజ్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్రెడ్డి, బీమనిపల్లి వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శంకరానాయక్, వైఎస్సార్సీపీ రాయలసీమ జోన్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయిరాంరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతోత్సవం

ముదిగుబ్బజనవరి 17 ముదిగుబ్బ మండల కేంద్రంలో కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవ రాయల వారి 553వ జయంతి వేడుకలను ఘనవిజయంగా జరపడం జరిగిందిఈ సందర్భంగా బలిజ పెద్దలుమాట్లాడుతూ శ్రీకృష్ణదేవ రాయలు వారుసమాజంలోని అన్నిఅన్నివర్గాల వారికి చేసినటు వంటి అమోఘమైన సేవను స్మరించు కోవడం జరిగింది. బలిజలు సమాజంలో పెద్దన్న పాత్ర పోషించాలని , అందుకోసంఅందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన మండల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు నారాయణస్వామి, నరేష్ , జిల్లా గౌరవ సలహాదారు దేగల వెంకట్, జిల్లా కార్యదర్శి కోన చంద్రశే ఖర్,సలహాదారు కురిమి శెట్టి గోవింద్ , కిషోర్, బొగ్గు రాజశేఖర్, గుర్రంజయచంద్ర,కరుణాకర్,రెడ్డప్ప,కాసేట రెడ్డప్ప, చంద్ర, నాగభూషణం,హరి,కిషోర్ఇతరబలిజ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

'గోనుగుంట్ల సొంత ఖర్చులతో రోడ్ల మరమ్మతుల చేపడుతాం'

ధర్మవరం జనవరి 17)పట్టణంలోని ప్రధాన రహదారులపై పడిన గోతులను పూడ్చడానికి అనుమతులు ఇవ్వాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారా యణ అనుచరులు రోడ్డు, భవనాల శాఖ అధికారులను కోరారు. బుధవారం ధర్మవరం ఆర్ అండ్ బి అధికారుల వద్దకు వెళ్లి మీరు అనుమతులు ఇస్తే ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ సొంత నిధులతో రోడ్ల మరమ్మతులకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

టిక్కెట్ రాని నేతలపై టీడీపీ గురి

తిరుపతి, జనవరి 17, చంద్రబాబు రాజ్యసభ ఎన్నికలపై దృష్టి పెట్టారు. ఒకవైపు సాధారణ ఎన్నికల వ్యూహాల్లో ఆయన బిజీగా ఉండగా? ఇప్పుడు రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్నాయి. అందులో ఒక స్థానాన్ని దక్కించుకుంటే ఎన్నికల ముంగిట అధికార పార్టీకి గట్టి దెబ్బ కొట్టవచ్చని చంద్రబాబు భావిస్తున్నారు. అందుకే ఎట్టి పరిస్థితుల్లో రాజ్యసభ సీటు కొట్టాలని బలమైన ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. చంద్రబాబు ఎత్తుగడలను గమనిస్తున్న జగన్ కొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు ఎంపీలు ఏప్రిల్ 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో వారి స్థానంలో కొత్త వారి ఎంపిక అనివార్యంగా మారింది. ఇందుకు సంబంధించి మార్చిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ డిసైడ్ అయ్యింది. ఈ ముగ్గురు రాజ్యసభ సభ్యులను ఎమ్మెల్యేలు ఎన్నుకోవాల్సి ఉంటుంది. ప్రతి 40 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ని ఎన్నుకోనున్నారు. అయితే ఈ లెక్క చూస్తే వైసీపీకి మూడు స్థానాలు దక్కినట్టే. కానీ ఎన్నికల ముంగిట సమీకరణలు మారుతున్నాయి. చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు జగన్ టికెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో వారిలో అసంతృప్తి నెలకొంది. అవకాశాలు ఉన్నవారు పక్క పార్టీలో చేరుతున్నారు. మిగతావారు సైలెంట్ అయ్యారు. సరిగ్గా ఇటువంటి సమయంలో రాజ్యసభ ఎన్నికల రావడంతో.. వీరంతా పట్టు బిగించే అవకాశాలు ఉన్నాయి.గత ఎన్నికల్లో వైసీపీ 151 స్థానాల్లో గెలుపొందింది. టిడిపి 23 స్థానాలకే పరిమితమైంది. జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకుంది. అయితే టిడిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలోకి ఫిరాయించారు. అదే సమయంలో వైసీపీ నాయకత్వాన్ని విభేదించి నలుగురు ఎమ్మెల్యేలు టిడిపి వైపు వచ్చారు. గత ఏడాది మార్చిలో ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. మొత్తం ఆరు స్థానాలకు గాను.. అన్ని సీట్లు వైసిపి దక్కించుకునే ఛాన్స్ ఉంది. కానీ అనూహ్యంగా టిడిపి ఆరో స్థానానికి పోటీ పెట్టింది. టిడిపి నుంచి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలతో కలిపి సునాయాసంగా విజయం సాధిస్తామని వైసిపి భావించింది. కానీ వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంతో టిడిపి అభ్యర్థి విజయం సాధించారు. ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో సైతం అదే రిపీట్ అవుతుందని టిడిపి భావిస్తోంది.తాజాగా జగన్ 25 మంది సిటింగ్లకు మొండి చేయి చూపారు. వారంతా టిడిపి, జనసేన వైపు చూస్తున్నారు. ఎప్పటికి టిడిపికి 23 స్థానాలు ఉన్నాయి.

రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్

అటుసినిమా రంగం..ఇటు రాజకీయరంగం అన్నగా ప్రజల గుండెల్లో చిరస్థానం



విజయవాడ,జనవరి17 : తెలుగు రాజకీయాల్లో చరిత్ర సృష్టించిన మహానటుడు, ఆధునిక సామాజికవేత్త నందమూరి తారకరాముడు. రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకుడిగా చరిత్ర కెక్కారు. ఆయన రాజకీయాల్లోకి రాకముందు స్తబ్దుగా ఉన్న రాజకీయరంగంలో కొత్త తరం ఉద్భవించింది. కొత్తవారు రాజకీయంగా పైకి వచ్చారు. ఎందరినో మంత్రులను, ఎంపిలను చేసిన గనత నాటి సిఎంగా ఎన్టీఆర్కు దక్కింది. అణగారిన కులాలను, వర్గాలను అక్కున చేర్చుకుని వారికి రాజకీయంగా పదవులను కట్టబెట్టారు. 1996 జనవరి జనవరి18న ఎన్టీఆర్ మహాభినిష్క్రమణ చేసి అప్పుడే ఇరవై ఎనమిదేళ్లు దాటింది. అయినా నేటికీ ఆయన జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచపోయారు. ఉమ్మడి ఎపిలో ఆయన తెలుగుదేశం పార్టీని పెట్టి, 9నెలల స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించారు. ఆనాటి రాజకీయాల్లో ఆయన చరిత్ర సృష్టించారు. అన్నగా జనం గుండెల్లో నిలిచారు. ఇక చిత్రసీమలోనూ ఎందరికో చేయూతనిచ్చి ఆదుకున్నారు. అందుకే ఈ నాటికీ రామారావు జనం మదిలో అన్నగా కొలువై ఉన్నారు. తెలుగు చిత్రపరిశ్రమకు 'పెద్దాయన'గా నిలచిన నటరత్న యన్టీఆర్ నా అనుకున్నవారిని ఆదుకున్న తీరును ఈనాటికీ సినీజనం తలచుకుంటూ ఉన్నారు. అలా ఆయన అభిమానంతో వెలుగులు విరజిమ్మిన వారెందరో. తెరపై అనేక మార్లు శ్రీకృష్ణ పరమాత్మగా నటించి అలరించారు రామారావు. ఆపదలో ఉన్న భక్తులను ఆదుకొనే కన్నయ్యగా నటించడమే కాదు, నిజజీవితంలోనూ యన్టీఆర్ అదే తీరున సాగడం విశేషం. యన్టీఆర్ ఓ సారి నమ్మితే వారి కోసం ప్రాణమిస్తారని ప్రతీతి. యన్టీఆర్ విజయవాడలో చదువుకొనే రోజుల్లో నాటకాలు వేశారు. తాను సినిమా రంగంలో అడుగుపెట్టగానే, తన తమ్ముడు త్రివిక్రమరావును, పుండరీకాక్షయ్యను మదరాసు పిలిపించుకొని వారిద్దరినీ భాగస్వాములుగా చేసి ఎన్.ఏ.టి. సంస్థపై చిత్రాలను నిర్మించారు... ఆ తరువాత పుండరీకాక్షయ్యను సోలో ప్రొడ్యూసర్ గానూ చేశారు. రామారావుతో పుండరీకాక్షయ్య 'శ్రీకృష్ణావతారం, భలేతమ్ముడు, ఆరాధన' వంటి అనేక విజయవంతమైన చిత్రాలు నిర్మించారు. అలాగే తనతో ఎన్నో చిత్రాల్లో నటించిన సత్యనారాయణకూ 'గజదొంగ'కు కాల్ షీట్స్ ఇచ్చారు. ఆ సినిమా ఎంత పెద్ద హిట్టో చెప్పక్కర్లేదు... ఇక యన్టీఆర్ తో 'సంసారం, దాసి' చిత్రాల్లో నాయికగా నటించిన లక్ష్మీరాజ్యం అడగ్గానే 'నర్తనశాల'లో అర్జున, బృహన్నల పాత్రల్లో అభినయించి అలరించిన తీరును ఎవరు మాత్రం మరచి పోగలరు? తరువాతి రోజుల్లో ఆమె నిర్మించిన 'మగాడు'లోనూ యన్టీఆర్ నటించారు. అలాగే తనతో పలు చిత్రాల్లో నటించిన భానుమతి సొంత చిత్రాల్లో నటించారు రామారావు. యన్టీఆర్ 'తాతమ్మకల'లో నటించినందుకు భానుమతి కోరగానే ఆమెకు కాల్ షీట్స్ ఇచ్చారు... యన్టీఆర్ వంటి సూపర్ స్టార్ కాల్ షీట్స్ ఇచ్చినా 'అమ్మాయి పెళ్ళి' అనే సాధారణ చిత్రం తీశారు భానుమతి. తన 'పల్లెటూరు'తోనే నాయికగా పరిచయమైన సావిత్రి దర్శకత్వం వహించిన 'మాతృదేవత'లో నటించి, ఆమెను డైరెక్టర్ గా ప్రోత్సహించారు.

ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతకు బహుమతి అందజేసిన డాక్టర్ శిల్ప..



విభారె న్యూస్ ఎమ్మిగనూరు జనవరి 17.సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వివిధ వార్డులలో ముగ్గుల పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అందులో భాగంగానే పట్టణంలోని 3వ వార్డులో కనికే. పద్మావతి, టీచర్ అను మహిళ ముగ్గుతో శ్రీరాములవారి చిత్రంను చిత్రించి ప్రజల దృష్టిని ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతిగా గెలుపొందిన పద్మావతికి డాక్టర్ శిల్ప బహుమతి ప్రధానం చేశారు. ముందుగా డాక్టర్ శిల్పాకు పద్మావతి పూలమాలతో సత్కరించారు. అనంతరం డాక్టర్ శిల్ప పద్మావతికి మొదటి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి ఇంచార్జి కే. మల్లికార్జున, టిడిపి నాయకుడు మాచాని శివశంకర్, టిడిపి కార్యకర్తలు, పద్మావతి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు వాయిదా



కౌతాళం మండలం (విభారె న్యూస్ జనవరి 18): కౌతాళం మండలంలోని ఉరుకుందలో వెలసిన శ్రీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానంలో రేపు అనగా జనవరి 18న జరగాల్సిన హుండీ లెక్కింపును వాయిదా వేసినట్లు ఆలయ ఈవో వాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారి హుండీ తదుపరి లెక్కింపు తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

బాచేపల్లెకు చేరుకున్న ఉత్సవ పల్లకి

పూజలు నిర్వహించిన శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి

ఉత్సవ పల్లకి కి పూజలు చేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 17 విభారె న్యూస్ :- అహోబిలేసుని ఉత్సవ పల్లకి కి బాచేపల్లె గ్రామం ప్రజలతో పూజలు అందుకుంది. అహోబిలం పుణ్యక్షేత్రంలో మంగళవారం రాత్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారుపేట ఉత్సవాలు అత్యంత వైభవనీ గా ప్రారంభమయ్యాయి. మొదటగా అహోబిలేసుని పారువేట ఉత్సవ పల్లకి బాచేపల్లి తండా లో పూజలు అందుకుని అక్కడి నుండి రాత్రి బాచేపల్లి గ్రామం చేరుకుంది. గ్రామ శివారులోకి శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వామి కొలువుదిరిన ఉత్సవ పల్లకి చేరుకోగానే గ్రామ అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి మేల తాళాలతో, భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా గ్రామంలోకి చేరుకున్న స్వామి పల్లకి బుధవారం వీధి వీధినా ఏర్పాటు చేసిన తెలుపుల వద్ద ఆసీనులై ప్రజల నుండి ప్రజలు అందుకున్నారు. ఆయా తెలుపుల వద్ద శ్రీ జ్వాలా నరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వాములకు ప్రజలు పూజలు నిర్వహించారు. గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి బాచేపల్లి గ్రామం చేరుకొని అహోబిశుని ఉత్సవ పల్లకి పూజలు నిర్వహించారు.

శ్రీమతి వైయస్ షర్మిలమ్మ కి హార్దిక శుభాకాంక్షలు..

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే.బాబురావు..

విభారె న్యూస్ జనవరి 17 కర్నూలు జిల్లా ప్రతినిధి.. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన శ్రీమతి వై ఎస్ షర్మిలమ్మ కి కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో బాబురావు మాట్లాడుతూదివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను నెరవేర్చే దిశగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తుందని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు తానున్నానంటూ భరోసా కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా గిడుగు రుద్రరాజు ని నియమించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకి, శ్రీమతి సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ కి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మాణికం ఠాగూర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నూతన పిసిసి అధ్యక్షులు శ్రీమతివైయస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం గతం కంటే రెట్టింపుగా కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం కోసం కృషి చేస్తామని రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించడం కోసం కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిపోయిన కాంగ్రెస్ వాదులారా తిరిగి రండి ఈ దేశాన్ని రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని బాబు రావు పిలుపునిచ్చారు.

తక్కువ తూకాలతో ప్రజలను మోసం చేస్తున్న డీలర్ ఉచ్చప్పపై చర్యలు తీసుకోవాలి

భాస్కర్ యాదవ్, వీరేష్, జాఫర్ పటేల్ డిమాండ్. సి పి ఐ, ఏఐవైఎఫ్, నాయకులు డిమాండ్.



పెద్దకడబూరు జనవరి 17 (విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ ఏ ఐ వై ఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ ఎ ఐ వై ఎఫ్ మండల కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ పెద్దకడబూరు మండల పరిధిలో కల్లుకుంట గ్రామంలో ప్రభుత్వము సరఫరా చేసే బియ్యాన్ని 2 నుంచి3 మూడు కిలోల వరకు తూకం తారమర చేయడం జరుగుతుంది. అలాగే బిల్లు కంటే అధికంగా పైసలు వసూలు చేస్తున్నారు. దీనిపైన ప్రజలు అడిగితే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోండి అని విడ్డూరంగా సమాధానం చెబుతున్నారు. ఈ విషయంపై మండల ఆర్ఐ మహేష్ కు ఎన్నోసార్లు విన్నవిచ్చిన ఇంతవరకు ఆయన పైన చర్యలు తీసుకోలేకపోవడం చాలా చాలా సిగ్గుచేటు అని రిపోర్టర్ ఈ విషయంపై రాసినందుకు ఆయనను బెదిరింపులకు గురి చేసినటువంటి డీలర్ ఉచ్చప్ప పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిజం నిర్భయంగా రాసే విలేకరులపై దాడులకు పాల్పడితే సిపిఐ పార్టీగా తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ విషయంపై మండల తాసిల్దార్ గారు వెంటనే స్పందించి మంచి వ్యక్తిని నియమించాలని సిపిఐ పార్టీగా తాసిల్దార్ కు విన్నవించడం జరిగింది. ఈ విషయంపై వెంటనే తాసిల్దార్ స్పందించాలని లేనియెడల పెద్ద ఎత్తున దశలవారీగా ఉద్యమం చేపడతామని వారన్నారు ఈ కార్యక్రమంలో రామంజి, బడే సాబ్ , అంజి, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాటలో పయనిస్తాం

2024
కార్యక్రమము

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17 - ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ కార్డియార్ లో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి ఛాయా చిత్ర ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న విజయవాడలో దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125 అడుగుల డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమాన్ని, ఛాయా చిత్ర ప్రదర్శన కలెక్టరేట్లో నిర్వహించడం జరిగిందన్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దార్శనికుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ డ్వామా పిడి రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, వివిధ దళిత సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్

జగనన్న ఆరోగ్య సురక్ష

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17:- జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 23-24- వార్డు సచివాలయం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన క్యాంపులను హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పరిశీలించారు . ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పేర్కొన్నారు .ఓపీలు తీసుకున్న వారికి అన్ని రకాల ప్రాథమిక పరిక్షలతో పాటు ఉచితంగావారికికావాల్సినమందులు పంపిణీ చేసామని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్కౌంటర్,మందులుపంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అంది స్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు . ఈ కార్యక్రమంలో . మెప్మా పీడీ భాస్కర్ రెడ్డి . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్రెడ్డి. పలువురు డాక్టర్లు. సచివాలయ హెల్త్సెక్రటరీలు. ఆశా వర్కర్ల. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోవెలకుంట్ల లో 30 పడకల ఆసుపత్రి ప్రారంభం

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17-. నంద్యాల జిల్లా కోయిలకుంట్ల 3 కోట్ల 80 లక్షల రూపాయలతో 30 పడకల హాస్పిటల్ ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ భాషా జెడ్పిటిసి చైర్మన్ పాపిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఏ ప్రభుత్వం చేయని విధంగా మన ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని వైద్య విద్య కోసం మన జగనన్న ప్రభుత్వం ఎప్పుడూ అభివృద్ధి పథంలో నడుస్తుందని వారు అన్నారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఐదుగురికి గాయాలు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 17 - బుధవారం నాడు నంద్యాల పట్టణంలోని అయ్యలూరు హైవే లో ఉన్న డాబా వద్ద ఆటో ను ఇన్నోవా కారు ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులకు, కారు డ్రైవర్ కు గాయాలు అయ్యాయి. వారిని నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఘటనపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ, ఏర్పాటు చేయలేదని స్థానికులు విమర్శిస్తున్నారు .

వైయస్ షర్మిలమ్మ నియామకంతో ఎన్ఎస్ యు ఐ సంబరాలు..

విభారె న్యూస్ జనవరి 17 కర్నూలు (జిల్లా ప్రతినిధి). శ్రీమతి వైఎస్ షర్మిలమ్మ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా నియమితులైన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ఎన్ఎస్ యు ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎం నాగమధు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె బాబురావు మాట్లాడుతూ శ్రీమతి వైయస్ షర్మిలమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారం దిశగా పయనిస్తుందని షర్మిలమ్మ నాయకత్వంలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు మొదలవు తున్నాయని వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పూర్వ వైభవం సంతరించు కుంటుందని బాబురావు ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర ఎన్ఎస్యుఐ అధ్యక్షులు నాగ మధు యాదవ్ మాట్లాడుతూ వైయస్ షర్మిలమ్మ నాయకత్వంలోరాష్ట్రంలోకాంగ్రెస్పార్టీకిబలం పుంజుకుంటుందని నాయకులకు కార్యకర్తలకు మనోధైర్యం ఏర్పడిందని కాంగ్రెస్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా షర్మిలమ్మకి ఎంతో గుర్తింపు ఉందని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎంతవరకైనా పోరాడే శక్తి షర్మిలమ్మ కి ఉందని నాగమధు యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోరాష్ట్రకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పాలం సుజాత జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి యస్ ప్రమీల కాంగ్రెస్ నాయకుడు షేక్ మాలిక్ డోన్ నియోజక వర్గ నాయకుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190